Adda247

GET IT ON Google Play

# Telangana Police SI

# Previous Year Paper 2016 Mains Paper 1 Question Paper

Adda247

# Test Prime

***ALL EXAMS, ONE SUBSCRIPTION***

**70,000+** Mock Tests

Personalised Report Card

Unlimited Re-Attempt

**600+** Exam Covered

Previous Year Papers

**500%** Refund

**ATTEMPT FREE MOCK NOW**

Adda247

GET IT ON Google Play

**Hall Ticket Number**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |

(To be filled by the Candidate)

**S. No.** **123451**

**SET CODE**
**P-1**

**Booklet Code** **A**

Signature of the Invigilator

# INSTRUCTIONS TO THE CANDIDATE

**(Read the Instructions carefully before Answering)**

1. Separate Optical Mark Reader (OMR) Answer Sheet is supplied to you along with Question Paper Booklet. Please read and follow the instructions on the OMR Answer Sheet for marking the responses and the required data.
2. The candidate should ensure that the booklet code printed on OMR sheet and question paper booklet code supplied are same.
3. **Immediately on opening the Question Paper Booklet by tearing off the paper seal please check for (i) The same booklet code (A/B/C/D) on each page, (ii) Serial Number of the questions (1-200), (iii) The number of pages and (iv) Correct Printing.** In case of any defect, please report to the invigilator and ask for replacement of booklet with same code within five minutes from the commencement of the test.
4. Electronic gadgets like Cell Phone, Pager, Calculator, watches and Mathematical/Log Tables are not permitted into the examination hall.
5. Darken the appropriate circles of 1, 2, 3, or 4 in the OMR sheet corresponding to correct or the most appropriate answer to the concerned question number in the sheet. Darkening of more than one circle against any question automatically gets invalidated.
6. Rough work should be done only in the space provided in the Question Paper Booklet.
7. Return the OMR Answer Sheet and Question paper booklet to the invigilator before leaving the examination hall. Failure to return is liable for criminal action.
8. The duplicate OMR sheet shall be taken away by the candidate and should be preserved till the declaration of results.

1. ఈ ప్రశ్న పత్రముతో పాటుగా OMR షీటు విడిగా ఇవ్వబడును. జవాబులను గుర్తించటానికి మరియు అవసరమైన వివరాలను గురించి, దయచేసి OMR షీటు మీద ఇవ్వబడిన సూచనలు చదువుకొని పాటించండి.
2. అభ్యర్థి తనకు యిచ్చిన OMR షీటు మీద ముద్రించిన కోడ్ మరియు ప్రశ్నపత్రము కోడ్ ఒకటే అయినదో లేదో సరి చూసుకొనవలెను
3. **ప్రశ్న పత్రమును పేపరు సీలు చించి తెరిచిన వెంటనే మీరు సరి చూసుకోవలసినవి: (i) ప్రతి పేజీ మీద ఒకే బుక్‌లెట్ కోడ్ (A/B/C/D) (ii) ప్రశ్నల వరుస సంఖ్య (1-200), (iii) పేజీల సంఖ్య మరియు (iv) సరైన ప్రింటింగ్. ఏదైనా లోపము ఉన్నయెడల, దయచేసి ఇన్విజిలేటర్‌కు తెలియపరచండి. పరీక్ష ప్రారంభించిన ఐదు నిమిషాల లోపల అదే బుక్‌లెట్ కోడ్ గల మరొక ప్రశ్నాపత్రంను ఇవ్వాలని అడగండి.**
4. ఎలక్ట్రానిక్ పరికరాలు - సెల్‌ఫోన్, పేజర్, క్యాలిక్యులేటర్, వాచీలు మరియు మేథమెటికల్/Log Tables వంటివి పరీక్ష హాలు లోనికి అనుమతించరు.
5. ప్రశ్నా పత్రములోని సంబంధిత ప్రశ్న సంఖ్యకు సరైన జవాబు లేదా అత్యంత ఖచ్చితమైన జవాబుకు అనుగుణంగా OMR షీటులోని తగిన 1, 2, 3 లేదా 4 సర్కిల్స్‌ను పూర్తిగా నల్లగా దిద్దాలి. ఒకటి కంటే ఎక్కువ సర్కిల్స్‌ని నింపిన యెడల అట్టి ప్రశ్నలు నిరాకరించబడును.
6. రఫ్ వర్క్‌ను ప్రశ్నా పత్రములో ప్రత్యేకముగా ఇచ్చిన స్థలమునందు మాత్రమే చేయవలెను.
7. పరీక్ష హాలు నుంచి బయటకు వెళ్లునప్పుడు OMR షీట్‌ను మరియు ప్రశ్నాపత్రం బుక్‌లెట్‌ను ఇన్విజిలేటర్‌కు ఇచ్చి వెళ్లాలి. లేనిచో క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.
8. OMR షీటు నకలును అభ్యర్థి తీసుకెళ్ళాలి, ఫలితాలు ప్రకటించేంత వరకూ భద్రపరచాలి.

**This Booklet consists of 45 Pages for 200 Questions + 02 Pages of Rough Work + 01 Title Page i.e. Total 48 Pages.**

**P11**

Adda247
GET IT ON Google Play



SPACE FOR ROUGH WORK

Adda247

Adda247

GET IT ON Google Play

**P-1**

**Booklet Code** **A**

Time : 3 Hours

Marks : 200

**Instructions :**

(i) Each question carries *one* mark.

ప్రతి ప్రశ్నకు ఒక మార్కు కలదు.

(ii) Choose the correct or most appropriate answer from the given options to the following questions and darken, with blue/black ball point pen, the corresponding digit **1, 2, 3** or **4** in the circle pertaining to the question number concerned in the OMR Answer Sheet, separately supplied to you.

దిగువ ఇచ్చిన ప్రతి ప్రశ్నకు ఇవ్వబడిన వాటిలో సరియైన సమాధానమును ఎన్నుకొని దానిని సూచించే అంకె **1, 2, 3** లేక **4** వేరుగా ఇచ్చిన OMR సమాధాన పత్రములో ప్రశ్న సంఖ్యకు ఎదురుగా గల సంబంధిత పేటికను బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్ను ఉపయోగించి నింపవలెను.

---

1. The digit in the place of ∗ so that the number 223∗431 is divisible by 9 is

సంఖ్య 223∗431 ను 9 నిశ్శేషంగా భాగించటానికి ∗ స్థానంలో ఉండవలసిన అంకె

(1) 3 (2) 4 (3) 5 (4) 6

2. The number of terms in the sequence 2, 4, 8, 16, ...., 1024

అనుక్రమము 2, 4, 8, 16, ...., 1024 లో పదాల సంఖ్య

(1) 7 (2) 8 (3) 9 (4) 10

3. If one third of the one fourth of a number is 15, then one tenth of that number is

ఒక సంఖ్యలోని నాలుగవ వంతులో మూడవ వంతు 15 అయితే, ఆ సంఖ్యలో పదవ వంతు

(1) 12 (2) 16 (3) 18 (4) 22

4. The largest four - digit number exactly divisible by 88 is

88 చే ఖచ్చితంగా భాగింపబడే నాలుగంకెల గరిష్ఠ సంఖ్య

(1) 9944 (2) 9768 (3) 9988 (4) 8888

5. If the H.C.F of three numbers which are in the ratio 1:2:3 is 12, then the numbers are

1:2:3 నిష్పత్తిలో ఉన్న మూడు సంఖ్యల గ.సా.భా 12 అయితే ఆ సంఖ్యలు

(1) 12, 24, 36 (2) 11, 22, 33 (3) 12, 24, 32 (4) 5, 10, 15

6. The remainder when $67^{99}$ is divided by 7 is

$67^{99}$ ని 7 తో భాగిస్తే వచ్చు శేషం

(1) 4 (2) 6 (3) 1 (4) 2

7. The number which does not suit in the sequence 8, 12, 18, 26, 38, 48, 62 is

అనుక్రమం 8, 12, 18, 26, 38, 48, 62 లో సరిపోని సంఖ్య

(1) 18 (2) 26 (3) 38 (4) 48

8. If $\frac{1}{12}\times\left(44339+x^2\right)=3879$, then the value of $x$ is

$\frac{1}{12}\times\left(44339+x^2\right)=3879$ అయితే, $x$ విలువ

(1) 43 (2) 57 (3) 37 (4) 47

---

9. The L.C.M. of two numbers is 495 and their HCF is 5. If the sum of the two numbers is 100 then their difference is

రెండు సంఖ్యల క.సా.గు 495 మరియు వాటి గ.సా.భా 5. ఆ రెండు సంఖ్యల మొత్తం 100 అయితే, వాటి భేదం

(1) 10 (2) 46 (3) 70 (4) 90

---

10. $\sqrt{5} = 2.2361,\ \sqrt{3} = 1.7321 \Rightarrow \frac{1}{\sqrt{5}-\sqrt{3}} =$

(1) 1.984 (2) 1.9841 (3) 1.98 (4) 2

---

11. A sum of Rs. 7,200 amounts to Rs. 9,360 in 6 years at a certain rate of simple interest. The amount, if the rate of interest is increased by 4% is (in rupees)

ఒక సాధారణ వడ్డీ రేటులో రూ॥ 7,200లు 6 సంవత్సరాలలో రూ॥ 9,360ల మొత్తం అవుతోంది. ఆ వడ్డీరేటును 4% పెంచితే వచ్చే మొత్తం (రూపాయలలో)

(1) 10,080 (2) 10,880 (3) 11,088 (4) 12,880

---

12. The present worth of Rs. 132 due in two years at 5% simple interest per annum (in rupees) is

రెండు సంవత్సరాలలో 5% సాధారణ వడ్డీతో రూ. 132 మొత్తం అయ్యే సొమ్ము ప్రస్తుత విలువ (రూపాయలలో)

(1) 120 (2) 122 (3) 112 (4) 118.80

---

13. A person borrowed a sum of money with simple interest as given below:

(i) 6% per annum for the first three years

(ii) 8% per annum for the next five years

(iii) 12% per annum for the next four years

If he paid a total interest of Rs. 4,240, the money he borrowed (in rupees) is

కొంత సొమ్మును ఒక వ్యక్తి ఈ క్రింది విధంగా సాధారణ వడ్డీకి తీసుకున్నాడు

(i) మొదటి మూడు సంవత్సరాలలో సంవత్సరానికి 6%

(ii) తరువాతి ఐదు సంవత్సరాలలో సంవత్సరానికి 8%

(iii) ఆ తరువాతి నాలుగు సంవత్సరాలలో సంవత్సరానికి 12%

అతను వడ్డీ రూపేణా మొత్తం రూ॥ 4,240 లు చెల్లిస్తే, అతను తీసుకున్న అప్పు (రూపాయలలో)

(1) 3,000 (2) 3,500 (3) 4,000 (4) 4,050



Adda247

Adda247 GET IT ON Google Play



14. A shopkeeper gives two successive discounts of 10% and 20%. If he sells an article for Rs. 432, then the marked price of the article is (in rupees)

ఒక దుకాణదారు 10% మరియు 20% వరుస రాయితీలను ఇచ్చాడు. అతను ఒక వస్తువును రూ॥ 432 లకు అమ్మితే, ఆ వస్తువు యొక్క ప్రకటిత విలువ (రూ॥లలో)

(1) 526 (2) 550 (3) 600 (4) 626

---

15. Two equal sums of money were invested, one at 4% and the other at $4\frac{1}{2}$%. At the end of 7 years, if the simple interest received from the later exceeds that received from the former by Rs. 94.50, then each sum was (in rupees)

ఒక దానికి 4% చొప్పున, మరొకదానికి $4\frac{1}{2}$% చొప్పున రెండు సమాన మొత్తాలను పెట్టుబడి పెట్టారు. 7 సం॥ల తరువాత రెండవ మొత్తంపైన వచ్చిన సాధారణ వడ్డీ, మొదటి దానిపై వచ్చిన దానికన్నా రూ. 94.50 ఎక్కువయితే, ఒక్కొక్క మొత్తం (రూపాయలలో)

(1) 2,600 (2) 2,700 (3) 2,700.50 (4) 2,685

---

16. The simple interest on a sum of money is $\frac{9}{4}$ of the principal and the number of years is equal to the rate percent per annum. Then the rate per annum is

కొంత మొత్తంపై సాధారణ వడ్డీ దాని అసలులో $\frac{9}{4}$వ వంతు. మరియు సంవత్సరాల సంఖ్య, సంవత్సరానికి వడ్డీ శాతపు సంఖ్యతో సమానం. అయితే సంవత్సరానికి వడ్డీ

(1) 10% (2) 12% (3) 13% (4) 15%

---

17. The difference between the compound interest and simple interest at the rate of 14% per annum on Rs. 5,000 for two years will be (in rupees)

రూ॥ 5,000 లపై సంవత్సరానికి 14% చొప్పున రెండు సంవత్సరాలకు చక్రవడ్డీ మరియు సాధారణ వడ్డీల మధ్య వ్యత్యాసం (రూపాయలలో)

(1) 98 (2) 86 (3) 72 (4) 88

---

18. A person borrows Rs. 3,200 to be paid back with compound interest at the rate of 5% per annum by the end of 2 years in two equal yearly instalments. Then each instalment (in rupees) is

ఒక వ్యక్తి రూ॥ 3,200 లను సంవత్సరానికి 5% చక్రవడ్డీకి రెండు సంవత్సరాలలో రెండు సమాన సాలుసరి వాయిదాలుగా తిరిగి ఇచ్చేటట్లు అప్పు తీసుకున్నాడు. అపుడు ఒక్కొక్క వాయిదా మొత్తం (రూపాయలలో)

(1) 1,764 (2) 1,880 (3) 1,894 (4) 1,924

Adda247 GET IT ON Google Play



19. A tree increases annually by $\frac{1}{5}$ th of its height. If it stands today at 125 cm., then its height after 2 years is (in cms.)

ఒక చెట్టు ప్రతి సంవత్సరమూ దాని ఎత్తులో $\frac{1}{5}$ వ వంతు పెరుగుతుంది. దాని ప్రస్తుతపు ఎత్తు 125 సెం.మీ. అయితే, 2 సంవత్సరాల తరువాత దాని ఎత్తు (సెం.మీ.లలో)

(1) 160 (2) 170
(3) 180 (4) 185

---

20. If a certain sum of money at compound interest grows upto Rs. 12,960 in 2 years and upto Rs. 13,176 in 3 years, then the rate of interest per annum is

కొంత సొమ్ము చక్రవడ్డీతో 2 సంవత్సరాలలో రూ॥ 12,960 కి మరియు 3 సంవత్సరాలలో రూ॥ 13,176 లకి పెరిగితే, సంవత్సరానికి వడ్డీ రేటు

(1) $2\frac{1}{3}$ % (2) $2\frac{2}{3}$% (3) $1\frac{1}{3}$% (4) $1\frac{2}{3}$%

---

21. The time for Rs. 1,000 to amount to Rs. 1,331 at 20% per annum, compounded half - yearly is (in years)

అర్ధ సంవత్సరానికి చక్రవడ్డీ వేసే పద్ధతిలో సంవత్సరానికి 20% రేటుతో రూ॥ 1,000 మొత్తం రూ॥ 1,331 అవటానికి పట్టే కాలము (సంవత్సరాలలో)

(1) $1\frac{1}{2}$ (2) 1 (3) 2 (4) $2\frac{1}{2}$

---

22. Two numbers are in the ratio of 11:13. If 12 is subtracted from each, the ratio becomes 7:9. The smaller number them is

రెండు సంఖ్యలు 11:13 నిష్పత్తిలో ఉన్నాయి. ఒక్కొక్క దాని నుండి 12 తీసివేస్తే, ఆ నిష్పత్తి 7:9 అవుతుంది. వాటిలో చిన్న సంఖ్య

(1) 11 (2) 22 (3) 33 (4) 39

---

23. The sum of three numbers is 186. If the ratio between the first and second is 2:3 and that between the second and third is 7:9, then the second number is

మూడు సంఖ్యల మొత్తం 186. మొదటి రెండు సంఖ్యల మధ్య నిష్పత్తి 2:3 మరియు రెండవ, మూడవ సంఖ్యల మధ్య నిష్పత్తి 7:9 అయితే రెండవ సంఖ్య

(1) 53 (2) 63 (3) 58 (4) 68

24. The price of a scooter and a television set are in the ratio 3:2. If a scooter costs Rs. 10,000 more than the television set, then the price of the scooter is (in rupees)

ఒక స్కూటర్ మరియు టెలివిజన్ (television) సెట్‌ల ధరల నిష్పత్తి 3:2. స్కూటరు ధర టెలివిజన్ ధర కన్నా రూ. 10,000 ఎక్కువయితే, అపుడు స్కూటర్ ధర (రూ॥లలో)

(1) 30,000 (2) 40,000
(3) 45,000 (4) 50,000

---

25. When 30 percent of a number is added to another number, the second number increases by 20 percent. Then the ratio between the first and second number is

ఒక సంఖ్యలో 30 శాతం ఇంకొక సంఖ్యకు కలిపితే, ఆ రెండవ సంఖ్య 20 శాతం పెరుగుతుంది. ఆ మొదటి మరియు రెండవ సంఖ్యల నిష్పత్తి

(1) 3:2 (2) 2:3 (3) 2:5 (4) 3:5

---

26. If $x : y = 3 : 4$, then $(7x + 3y) : (7x - 3y) =$

$x : y = 3 : 4$ అయితే, $(7x + 3y) : (7x - 3y) =$

(1) 5 : 2 (2) 4 : 3 (3) 11 : 3 (4) 37 : 19

---

27. The students in three classes are in the ratio 2 : 3 : 5. If 40 students are increased in each class, the ratio changes to 4 : 5 : 7. Originally, the total number of students is

మూడు తరగతులలో విద్యార్థులు 2 : 3 : 5 నిష్పత్తిలో ఉన్నారు. ఒక్కొక్క తరగతిలో 40 మంది విద్యార్థులు ఎక్కువయితే ఆ నిష్పత్తి 4 : 5 : 7 గా మారుతుంది. మొదట్లో ఉన్న మొత్తం విద్యార్థుల సంఖ్య

(1) 100 (2) 180
(3) 200 (4) 400

---

28. If $a{:}b = c{:}d = e{:}f = 1{:}2$, then $(pa + qc + re) : (pb + qd + rf) =$

$a{:}b = c{:}d = e{:}f = 1{:}2$ అయితే $(pa + qc + re) : (pb + qd + rf) =$

(1) 1 : 3 (2) 1:2 (3) 2 : 3 (4) 3 : 2

---

29. A pipe of diameter 'd' can drain a water tank in 40 minutes. The time taken by a pipe of diameter '2d' for doing the same job is (in minutes)

వ్యాసము 'd' గల ఒక గొట్టము ఒక నీళ్ళ తొట్టిని 40 నిమిషాలలో ఖాళీ చేస్తుంది. అదే పని చేయటానికి '2d' వ్యాసముగా గల గొట్టానికి పట్టే సమయం (నిమిషాలలో)

(1) 5 (2) 10 (3) 20 (4) 50

Adda247
GET IT ON Google Play



30. A pump can fill a tank with water in 2 hours. Because of a leakage it took $2\frac{1}{3}$ hours to fill the tank. The time taken to empty the full tank due to leakage (in hours) is

ఒక కుళాయి ఒక తొట్టిని నీటితో 2 గం॥లలో నింపగలదు. ఆ తొట్టికి ఉన్న ఒక లీకేజి మూలంగా దానిని నింపటానికి $2\frac{1}{3}$ గం॥లు పట్టింది. ఆ లీకేజివల్ల నిండు తొట్టి ఖాళీ అవడానికి పట్టే సమయం (గంటలలో)

(1) 8 (2) 7 (3) 10 (4) 14

---

31. A water tank is $\frac{2}{5}$th full. Pipe A can fill the tank in 10 minutes and pipe B can empty it in 6 minutes. If both the pipes are open, the time taken to empty or fill the tank completely is

(1) 6 minutes to empty (2) 6 minutes to fill
(3) 9 minutes to empty (4) 9 minutes to fill

ఒక నీళ్ళ తొట్టి $\frac{2}{5}$ భాగం నిండి ఉంది. గొట్టము A దానిని 10 నిమిషాలలో నింపగలిగితే, గొట్టము B దానిని 6 నిమిషాలలో ఖాళీ చేయగలుగుతుంది. రెండు గొట్టాలూ తెరిచి ఉంచితే ఆ తొట్టి పూర్తిగా ఖాళీ అవటానికి గానీ లేక పూర్తిగా నిండడానికి గానీ పట్టే సమయం

(1) ఖాళీ అవటానికి 6 ని॥లు (2) నిండటానికి 6 ని॥లు
(3) ఖాళీ అవటానికి 9 ని॥లు (4) నిండటానికి 9 ని॥లు

---

32. The average price of 16 different books is Rs. 18. While the average price of 14 of these books is Rs. 16.50 and of the remaining two books, if the price of one is 50% of the other, then the price of these two books is (in rupees)

16 వేర్వేరు పుస్తకాల సగటు ఖరీదు రూ. 18. వానిలోని 14 పుస్తకాల సగటు ఖరీదు రూ. 16.50 మరియు మిగిలిన రెండు పుస్తకాలలో ఒక దాని ధర రెండవ దాని ధరలో 50% అయితే, ఆ రెండు పుస్తకాల ధర (రూపాయలలో)

(1) 13, 26 (2) 17, 34 (3) 19, 38 (4) 21, 42

---

33. If the average of $x$ and $\frac{1}{x}$ $(x \neq 0)$ is M, then the average of $x^2$ and $\frac{1}{x^2}$ is

$x$ మరియు $\frac{1}{x}$ $(x \neq 0)$ ల సగటు M అయితే $x^2$ మరియు $\frac{1}{x^2}$ ల సగటు

(1) $1 - M^2$ (2) $1 - 2M$ (3) $2M^2 - 1$ (4) $2M^2 + 1$

34. The average age of 28 students of a class is 12 years. If their teacher's age is included the average age increases by one year. Then the age of the teacher (in years) is
ఒక తరగతిలోని 28 మంది విద్యార్థుల సగటు వయసు 12 సంవత్సరాలు. వారి ఉపాధ్యాయుని వయసు కలిపితే ఆ సగటు మరొక సంవత్సరం పెరుగుతుంది. అపుడు ఆ ఉపాధ్యాయుని వయస్సు (సం॥లలో)
(1) 41 (2) 40 (3) 39 (4) 38

35. A batsman in his $12^{th}$ innings, makes a score of 63 runs and thereby increased his average score by 2 runs. The average of his score after $12^{th}$ innings is
ఒక బాట్స్‌మేన్ తన 12 వ ఇన్నింగ్సులో 63 పరుగులు చేసి, తన స్కోర్ సగటును దానివల్ల 2 పరుగులు పెంచుకొన్నాడు. ఆ 12 వ ఇన్నింగ్స్ తరువాత అతని సగటు స్కోరు
(1) 42 (2) 41 (3) 35 (4) 34

36. The average of 9 numbers is 30. If the average of first 5 numbers is 25 and that of the last 3 numbers is 35 Then the $6^{th}$ number is
9 సంఖ్యల సగటు 30. మొదటి 5 సంఖ్యల సగటు 25 మరియు చివరి 3 సంఖ్యల సగటు 35 అయితే, 6 వ సంఖ్య
(1) 20 (2) 30 (3) 40 (4) 50

37. Out of three numbers, the first is twice the second and is half of the third. If the average of the three numbers is 56, then the difference of the first and third numbers is
మూడు సంఖ్యలలో మొదటి సంఖ్య రెండవదానికి రెండింతలూ మరియు మూడవ దానిలో సగం. ఈ మూడింటి సగటు 56 అయితే మొదటి సంఖ్య మరియు మూడవ సంఖ్యల మధ్య భేదం
(1) 12 (2) 20 (3) 24 (4) 48

38. In an examination it is required to get 40% of the aggregate marks to pass. A student gets 142 marks and is declared failed by 18 marks. The maximum marks of the examination is
ఒక పరీక్షలో ఉత్తీర్ణుడవటానికి మొత్తం మార్కులలో 40% మార్కులు రావాలి. ఒక విద్యార్థి 142 మార్కులు పొంది 18 మార్కులు తక్కువయినందువల్ల తప్పినట్లు ప్రకటించారు. ఆ పరీక్షకు గరిష్ఠ మార్కులు
(1) 600 (2) 400 (3) 460 (4) 520

39. The population of a town is 1,54,000. It increases by 5% during the first year. During the second year it decreases by 10% and increases by 10% during the third year. Then the population of the town after 3 years is
ఒక పట్టణంలోని జనాభా 1,54,000. మొదటి సంవత్సరంలో అది 5% పెరిగింది. రెండవ సంవత్సరంలో అది 10% తగ్గి మరల మూడవ సంవత్సరంలో 10% పెరిగింది. మూడు సంవత్సరాల తరువాత ఆ పట్టణ జనాభా
(1) 1,61,700 (2) 1,60,700 (3) 1,60,083 (4) 1,70,062

Adda247
GET IT ON Google Play



40. A number $x$ is increased by 30% and then decreased by 30%, then the number $x$
(1) Does not change (2) Decreases by 6%
(3) Increases by 6% (4) Decreases by 9%
ఒక సంఖ్య $x$ ను 30% పెంచి, తరువాత 30% తగ్గించారు. ఆ సంఖ్య $x$
(1) మారదు (2) 6% తగ్గింది
(3) 6% పెరిగింది (4) 9% తగ్గింది

41. One side of a square is increased by 20%. To maintain the same area the other side will have to be decreased by
చతురస్రపు ఒక భుజంను 20% పెంచారు. అదే వైశాల్యంగా ఉండటానికి దాని రెండవ భుజాన్ని తగ్గించవలసినది
(1) $16\frac{2}{3}\%$ (2) $14\frac{2}{3}\%$ (3) $11\frac{1}{3}\%$ (4) $14\frac{1}{3}\%$

42. Two numbers are in the ratio 5:4. If 40% of the first number is 120, then 60% of the second number is equal to
రెండు సంఖ్యలు 5:4 నిష్పత్తిలో ఉన్నాయి. 120 మొదటి సంఖ్యలో 40% అయితే రెండవ సంఖ్యలో 60% కి సమానమైనది
(1) 124 (2) 134 (3) 144 (4) 156

43. In an examination there were 640 boys and 360 girls. If 60% of boys and 70% of girls were successful, the percentage of failure was
ఒక పరీక్షలో 640 మంది బాలురు, 360 మంది బాలికలు ఉన్నారు. 60% బాలురు మరియు 70% బాలికలు ఉత్తీర్ణులయితే, తప్పిన వారి శాతం
(1) 36.4% (2) 35.4% (3) 32.8% (4) 35.6%

44. A person gave 20% of his income to his elder son, 30% of the remaining to the younger son and 10% of the balance he donated to a trust. If he is left with Rs. 10,080. His income (in rupees)
ఒక వ్యక్తి తన ఆదాయంలో 20% పెద్ద కుమారునికి, మిగిలిన దానిలో 30% చిన్న కుమారునికి ఇచ్చి ఇంకా మిగిలిన దానిలో 10% ఒక ట్రస్టుకు దానం చేశాడు. అతని వద్ద ఇంకా రూ॥ 10,080 మిగిలితే, అతని ఆదాయము (రూపాయలలో)
(1) 50,000 (2) 40,000 (3) 30,000 (4) 20,000

45. The difference between a discount of 35% and two successive discounts of 20% and 20% on a certain bill is Rs. 22. Then the amount of the bill (in rupees) is
ఒక బిల్లుపై 35% రాయితీకి మరియు రెండవ వరస రాయితీలు 20%, 20% ల మధ్య భేదం రూ॥ 22. అయితే ఆ బిల్లుపైనున్న మొత్తం (రూపాయలలో)
(1) 1,100 (2) 2,000 (3) 2,200 (4) 2,640

Adda247
GET IT ON Google Play



46. A sells a house to B at a profit of 12%. B sells it to C at a loss of 10% and C sells it to D for Rs. 21,44,520 making a profit of 15%. The cost of the house for A (in rupees) is

A ఒక ఇంటిని B కి 12% లాభానికి అమ్మాడు. B దానిని 10% నష్టానికి C కి మరియు C దానిని 15% లాభం వచ్చేట్లు D కి రూ॥ 21,44,520 కి అమ్మారు. A ఆ ఇంటిని కొన్న వెల (రూపాయలలో)

(1) 20,00,000 (2) 18,50,000 (3) 25,00,000 (4) 22,50,000

---

47. A trader sells an article at a profit of 30%. Had he sold it for Rs. 352 less, he would have gained 20% only. The cost price of the article is (in rupees)

ఒక వర్తకుడు ఒక వస్తువును 30% లాభానికి అమ్మాడు. అతను దానిని రూ. 352 తక్కువగా అమ్మి ఉంటే అతనికి 20% మాత్రమే లాభం వచ్చి ఉండేది. ఆ వస్తువు కొన్న ధర (రూపాయలలో)

(1) 3,520 (2) 3,580 (3) 1,560 (4) 1,700

---

48. A man bought 6 apples for Rs. 24 and sold them at 4 apples for Rs. 20. His profit percentage is

ఒక వ్యక్తి రూ. 24 లకు 6 యాపిల్‌లను కొని, రూ. 20 లకు 4 యాపిల్‌లు చొప్పున అమ్మాడు. అతని లాభ శాతం

(1) 25 (2) 30 (3) 40 (4) 50

---

49. A shopkeeper sold two pressure cookers for Rs. 1,800 each. On one he gains 30% and on the other he loses 25%. His gain or loss percent in the whole transaction is

(1) 4.88% Loss (2) 4.88% Gain (3) 3.74% Loss (4) 3.74% Gain

ఒక దుకాణదారు రెండు ప్రెషర్ కుక్కర్లను ఒక్కొక్కటి రూ. 1,800 లకు అమ్మాడు. ఒక దానిపై అతనికి 30% లాభం రాగా రెండవ దానిపై 25% నష్టం వచ్చింది. ఈ మొత్తం లావాదేవీలో అతనికి కలిగిన లాభం లేక నష్టం.

(1) 4.88% నష్టం (2) 4.88% లాభం (3) 3.74% నష్టం (4) 3.74% లాభం

---

50. The profit earned by selling an article for Rs.832 is equal to the loss incurred, when the same article is sold for Rs. 448. Then the sale price of the article for making 50% profit should be (in rupees)

ఒక వస్తువును రూ. 832 లకు అమ్మగా వచ్చిన లాభం అదే వస్తువును రూ. 448 లకు అమ్మగా వచ్చిన నష్టంతో సమానం. అయితే 50% లాభం రావటానికి దాని అమ్మకపు విలువ (రూపాయలలో)

(1) 920 (2) 960 (3) 1,060 (4) 1,200

---

51. If gross profit is 34% of the selling price of an item and $x$ percentage of its selling price is equal to 25 percentage of its cost price, then $x$ =

ఒక వస్తువు నికర లాభం అమ్మిన వెలలో 34% అయి ఉండి మరియు దాని అమ్మిన వెలలో $x$ శాతము, కొన్న వెలలో 25 శాతమునకు సమానము అయితే $x$ =

(1) 15.4 (2) 16.5 (3) 17 (4) 18.3

Adda247
GET IT ON Google Play



52. A sells a pillow to B at a profit of 20%. B sells it to C at a profit of 25%. If C pays Rs. 243 for it, the cost price of the pillow for A (in Rupees) is

20% లాభానికి A ఒక దిండుని B కి అమ్మాడు. B దానిని 25% లాభానికి C కి అమ్మాడు. దానికి C రూ. 243 చెల్లిస్తే A ఆ దిండుని కొన్న వెల (రూపాయలలో)

(1) 150 (2) 160 (3) 162 (4) 173

---

53. In a class having 40 boys and some girls, the average ages of boys and girls are 13.5 years and 13 years respectively. The average age of the whole class is 13.4 years. Then the number of girls in the class is

40 మంది బాలురు కొందరు బాలికలు కలిగిన ఒక తరగతిలో బాలుర మరియు బాలికల సగటు వయసులు వరుసగా 13.5 సంవత్సరాలు మరియు 13 సంవత్సరాలు. మొత్తం తరగతి యొక్క సగటు వయసు 13.4 సంవత్సరాలు. అపుడు ఆ తరగతిలోని బాలికల సంఖ్య

(1) 10 (2) 11 (3) 13 (4) 20

---

54. Ratio of present ages of P and Q are 7:3. After four years their ages will be in the ratio 2:1. Then the present age of P (in years) is

P మరియు Q ల ప్రస్తుత వయసుల నిష్పత్తి 7:3. నాలుగు సంవత్సరాల తర్వాత వారి వయసుల నిష్పత్తి 2:1 అవుతుంది. అపుడు P యొక్క ప్రస్తుత వయసు (సంవత్సరాలలో)

(1) 24 (2) 28 (3) 30 (4) 32

---

55. The product of two positive numbers A and B is 240. If twice of B is more than A by 4, then B is

ధన సంఖ్యలు A మరియు B ల లబ్ధం 240. B కి రెట్టింపు A కన్నా 4 ఎక్కువ అయితే, అపుడు B

(1) 12 (2) 20 (3) 10 (4) 14

---

56. Four persons can reep 12 acres in 10 days by working for 9 hours a day. The number of hours in a day that five persons have to work in order to reap 16 acres in 8 days is

నలుగురు వ్యక్తులు 12 ఎకరాల పంటను రోజుకు 9 గంటల చొప్పున పనిచేసి 10 రోజులలో కోయగలరు. ఐదుగురు వ్యక్తులు 16 ఎకరాల పంటను 8 రోజులలో కోయాలంటే రోజుకు పనిచేయాల్సిన గంటల సంఖ్య

(1) 12 (2) 10 (3) 9 (4) 8

---

57. A can do a piece of work in 4 hours. B and C together take 3 hours, A and C together take 2 hours to do it. The time taken for B to complete the work is (in hours)

A ఒక పనిని 4 గంటల్లో చేయగలడు. B మరియు C కలిసి ఆ పనిని 3 గంటలలోను, A మరియు C కలిసి ఆ పనిని 2 గంటలలో చేయగలరు. ఆ పనిని పూర్తి చేయడానికి B తీసుకొనే సమయం (గంటలలో)

(1) 10 (2) 12 (3) 8 (4) 9

Adda247
GET IT ON Google Play



58. A contractor undertook to finish a certain work in 124 days and employed 120 men on it. After 64 days, he found that he had already done $\frac{2}{3}$ of the work. The number of men he can discharge now so that the work may finish in time is

ఒక గుత్తేదారు ఒక పనిని 124 రోజుల్లో పూర్తి చేయడానికి అంగీకరించి, అందుకుగాను 120 మంది వ్యక్తులను పనిలోకి తీసుకున్నాడు. 64 రోజుల తర్వాత $\frac{2}{3}$వ వంతు పని పూర్తయిందని తెలుసుకున్నాడు. నిర్దేశిత సమయానికి పని పూర్తి చేయుటకు తగ్గించవలసిన పనివారి సంఖ్య

(1) 24 (2) 56 (3) 64 (4) 80

---

59. A and B undertook to do a piece of work for Rs. 4,500. A alone could do it in 8 days and B alone in 12 days. With the assistance of C they finished the work in 4 days. Then C's share of money is (in rupees)

A మరియు B రూ. 4,500 కు ఒక పనిని చేయడానికి ఒప్పుకున్నారు. ఆ పనిని A మాత్రమే 8 రోజులలో, B మాత్రమే 12 రోజులలో చేయగలరు. C యొక్క సహాయంతో వారు 4 రోజుల్లో పని పూర్తి చేసారు. అప్పుడు డబ్బులో C యొక్క వాటా (రూపాయలలో)

(1) 2,250 (2) 1,500
(3) 750 (4) 375

---

60. Seven young men and four boys can complete a work in 6 days. A young man completes double the work than a boy in a day. The number of days that five men and four boys require to complete the work is

ఏడుగురు యువకులు, నలుగురు బాలురు కలిసి ఒక పనిని 6 రోజుల్లో పూర్తి చేయగలరు. రోజుకి బాలుడు చేసే పనికి రెట్టింపు పని ఒక యువకుడు చేస్తాడు. ఐదుగురు యువకులు, నలుగురు బాలురు ఆ పని పూర్తి చేయడానికి కావలసిన రోజుల సంఖ్య

(1) 5 (2) 4 (3) 6 (4) $\frac{54}{7}$

---

61. A circular wire of radius 21 cm is cut and bent in the form of a rectangle whose sides are in the ratio of 6:5. Assuming $\pi = \frac{22}{7}$, the area enclosed by the rectangle (in sq. cms) is

వ్యాసార్థము 21 సెం.మీలు గల ఒక వృత్తాకార తీగను కత్తిరించి 6:5 నిష్పత్తిలో భుజాలు గల ఒక దీర్ఘచతురస్రంగా వంచారు. $\pi = \frac{22}{7}$ అనుకుంటే, ఆ దీర్ఘచతురస్రంతో పరిబద్ధమైన వైశాల్యం (చ.సెం.మీ లలో)

(1) 540 (2) 1080 (3) 2160 (4) 4320

62. A rectangular paper, when folded into two congruent parts had a perimeter of 34 cm for each part folded along one set of sides and same is 38 cm when folded along the other set of sides. The area of the paper is (in sq. cms)
ఒక దీర్ఘచతురస్రపు కాగితాన్ని రెండు సర్వసమాన భాగాలుగా ఒక జత భుజాల వైపు మడచినప్పుడు ఒక్కొక్క భాగపు చుట్టుకొలత 34 సెం.మీలు గాను, మరియొక జత భుజాల వైపు మడిచినపుడు అదే 38 సెం.మీలుగాను ఉన్నది. ఆ కాగితం వైశాల్యం (చ.సెం.మీ.లలో)
(1) 140 (2) 240
(3) 560 (4) 360

---

63. The side and one of the diagonals of a rhombus are 13 cm and 24 cm respectively. Its area (in sq. cm) is
ఒక సమ చతుర్భుజపు భుజము మరియు వికర్ణము వరుసగా 13 సెం.మీలు మరియు 24 సెం.మీ.లు. దాని వైశాల్యం (చ.సెం.మీ.లలో)
(1) 156 (2) 240 (3) 120 (4) 130

---

64. The sides of a triangle are 3 cm, 4 cm and 5 cm. The area (in $cm^2$) of the triangle formed by joining the mid-points of the sides of this triangle is
ఒక త్రికోణం భుజాలు 3 సెం.మీ, 4 సెం.మీ మరియు 5 సెం.మీ లు. ఈ త్రికోణపు భుజాల మధ్య బిందువులను కలిపితే వచ్చే త్రికోణపు వైశాల్యం (చ॥సెం.మీ.లలో)
(1) 6 (2) 3 (3) $\frac{3}{2}$ (4) $\frac{3}{4}$

---

65. Two persons undertake to do a piece of work for Rs. 1,200. One alone could do it in 6 days and the other in 8 days. With the assistance of a boy they finish it in 3 days. The difference between the shares of the two persons (in rupees) is
ఇద్దరు వ్యక్తులు ఒక పనిని రూ. 1,200 లకు చేయటానికి ఒప్పుకున్నారు. వారిలో ఒక్కడే విడిగా దానిని 6 దినములలో చేయగలిగితే, మరియొకడు విడిగా 8 రోజులలో చేయగలడు. ఒక కుర్రవాని సహాయంతో వారు ఆ పనిని 3 రోజులలో పూర్తి చేశారు. అపుడు ఆ ఇద్దరు వ్యక్తుల వంతులలో తేడా (రూపాయలలో)
(1) 150 (2) 200 (3) 250 (4) 300

---

66. Two men undertake to do a piece of work for Rs. 5,600. First man alone can do this work in 7 days while the second man alone can do this work in 8 days. If they work together and complete this work in 3 days with the help of a boy, then the amount the two men together get is (in rupees)
ఇద్దరు వ్యక్తులు ఒక పనిని రూ. 5,600 లకు చెయ్యటానికి ఒప్పుకున్నారు. మొదటి వ్యక్తి ఒక్కడే దానిని 7 రోజులలో చెయ్యగలిగితే, రెండవ వ్యక్తి ఒక్కడే 8 రోజులలో చెయ్యగలడు. ఒక బాలుని సహకారంతో వారిద్దరూ కలిసి ఆ పనిని 3 రోజులలో పూర్తి చెయ్యగలిగితే, వారిద్దరికీ కలిపి వచ్చే సొమ్ము (రూ.లలో)
(1) 4,000 (2) 4,500
(3) 4,580 (4) 4,600

Adda247
GET IT ON Google Play



67. If the wages of 6 men for 15 days be Rs. 700, then the wages of 9 men for 12 days will be (in rupees)
15 రోజులకు 6 గురు పురుషుల వేతనం రూ. 700 అయితే, 12 రోజులకు 9 మంది పురుషుల వేతనం (రూపాయలలో)
(1) 840 (2) 848 (3) 1050 (4) 900

68. 8 men can do a work in 12 days. After 6 days of work, 4 more men were engaged to finish the work. The number of days required to complete the remaining work is
8 మంది పురుషులు ఒక పనిని 12 రోజులలో చెయ్యగలుగుతారు. 6 రోజుల పని తరువాత ఇంకొక నలుగురిని కూడా ఆ పని పూర్తి చేయటానికి నియమించారు. ఆ మిగిలిన పనిని ముగించటానికి అవసరమయ్యే రోజుల సంఖ్య
(1) 2 (2) 3 (3) 4 (4) 5

69. The number of 5-digit even numbers that can be formed using the digits 1, 2, 7, 9, 4 without repetition is
పునరావృతం కాకుండా 1, 2, 7, 9, 4 అంకెలతో ఏర్పరచగలిగే 5 - అంకెల సరిసంఖ్యల సంఖ్య
(1) 16 (2) 36 (3) 24 (4) 48

70. From a group of 6 men and 4 women a committee of 4 persons is to be formed. The number of different ways in which it can be done so that the committee has at least one women is
6 గురు పురుషులు, 4 గురు స్త్రీలు ఉన్న ఒక సమూహము నుంచి 4 గురు వ్యక్తులున్న ఒక కమిటీని ఏర్పరచాలి. కనీసం ఒక స్త్రీ అయినా ఉండేట్లు ఏర్పరచగలిగే కమిటీల సంఖ్య
(1) 210 (2) 225 (3) 195 (4) 185

71. To complete a work A takes 6 days and B takes 12 days. After A and B worked for two days, C joined them and they completed the work on the 3rd day. The number of days C alone takes to complete the same work is
ఒక పనిని పూర్తి చేయటానికి A కి 6 రోజులు మరియు B కి 12 రోజులు పట్టుతుంది. A మరియు B లు రెండు రోజులు పనిచేసిన తరువాత వారితో C కలవగా, వారంతా మూడవ రోజున ఆ పనిని పూర్తి చేశారు. అదే పనిని పూర్తి చెయ్యటానికి C ఒక్కరికీ పట్టే రోజులు
(1) 3 (2) 6 (3) 4 (4) 8

72. There are five men and four ladies to dine at a round table. The number of ways they can seat themselves so that no two ladies are together is
అయిదుగురు పురుషులు మరియు నలుగురు స్త్రీలు ఒక గుండ్రని బల్ల చుట్టూ భోజనానికి కూర్చోవాలి. ఏ ఇరువురు స్త్రీలు కలిసి కూర్చోకుండా వారు కూర్చోగలిగే పద్ధతుల సంఖ్య
(1) 3280 (2) 3180 (3) 3080 (4) 2880



Adda247

**P-1** **Booklet Code A**

73. A class starts at 9:15 am and lasts till 12:38 pm. Four periods are held during this interval. After every period, 5 minutes are given free to the students. The exact duration of each period ( in minutes) is
ఒక తరగతి ఉదయం 9:15 గం॥ మొదలయి మధ్యాహ్నం 12:38 గం॥ వరకూ సాగుతుంది. ఈ మధ్యకాలంలో వారికి 4 పీరియడ్‌లు జరుగుతాయి. ఒక్కొక్క పీరియడ్ తరువాత విద్యార్థులకు 5 నిముషాల విరామం ఉంటుంది. ఒక్కొక్క పీరియడ్ యొక్క నిర్దిష్ట సమయం (నిమిషాలలో)
(1) 51 (2) 50 (3) 48 (4) 47

---

74. Two trains of lengths 200 m and 180 m run on parallel tracks. When running in the same direction the faster train crosses the slower one in 38 sec. When running in opposite directions at the speeds same as their earlier speeds, they pass each other completely in 5 sec. The speed of the faster train is (in m/sec.)
200 మీ॥లు మరియు 180 మీ॥ల పొడవున్న రెండు రైళ్ళు రెండు సమాంతర పట్టాలపై పరిగెడుతున్నాయి. అవి ఒకే దిశలో వెళ్తున్నప్పుడు వాటిలో ఎక్కువ వేగంతో వెళ్ళే రైలు తక్కువ వేగంతో వెళ్ళే దానిని 38 సెకనులలో దాటుతుంది. అవే వేగాలతో ఎదురెదురు దిశలలో వెళ్తే, అవి ఒక దానినొకటి పూర్తిగా 5 సెకనులలో దాటుతాయి. వానిలో ఎక్కువ వేగంతో నడిచే రైలు వేగం (మీ/సెకనులలో)
(1) 43 (2) 45 (3) 50 (4) 60

---

75. A train 135 m long is running with a speed of 50 km/hr. The time taken by it to pass a man who is walking at 4 km/hr in the opposite direction (in seconds) is
135 మీటర్ల పొడవున్న ఒక రైలు గంటకు 50 కి.మీల వేగంతో నడుస్తోంది. దానికి అభిముఖంగా గంటకు 4 కి.మీల వేగంతో నడిచే ఒక వ్యక్తిని దాటటానికి అది తీసుకునే సమయం (సెకనులలో)
(1) 10 (2) 9 (3) 11 (4) 8

---

76. The distance between P and Q is 27 kms. Two men A and B walk from P to Q at rates 4 and 5 km an hour, respectively. B reaches Q and returns immediately and meets A at R. The distance from P to R is (in kms)
P మరియు Q ల మధ్య దూరం 27 కి.మీ.లు. A మరియు B అను ఇద్దరు వ్యక్తులు P నుండి Q కి గంటకు వరుసగా 4 మరియు 5 కి.మీల చొప్పున నడిచారు. Q కి చేరిన B వెంటనే తిరిగి బయలుదేరి A ని R వద్ద కలిశాడు. P నుండి R కి ఉన్న దూరం (కి.మీ.లలో)
(1) 20 (2) 21 (3) 23 (4) 24

---

77. A train passes a telegraph post in 8 sec. and a 264 m long bridge in 20 sec. Then the length of the train is (in mts.)
ఒక రైలు ఒక టెలిగ్రాఫు స్తంభాన్ని 8 సెకనులలోను, 264 మీ॥ల పొడవున్న వంతెనను 20 సెకనులలోను దాటగలదు. అపుడు ఆ రైలు పొడవు (మీటర్లలో)
(1) 180 (2) 176 (3) 164 (4) 158



Adda247

78. A can go round a circular path 8 times in 40 min. If the diameter of the circle is increased to 10 times, the time required by A to go round the new path once, travelling at the same speed as before is (in mins)

A ఒక వృత్తాకారపు దారి చుట్టూ 40 నిమిషాలలో 8 సార్లు వెళ్ళగలడు. ఆ వృత్తపు వ్యాసాన్ని 10 రెట్లు పెంచితే, మునుపటి వేగంతోనే వెళ్ళినపుడు, ఆ కొత్తదారి చుట్టూ ఒకసారి తిరగటానికి A కి పట్టే సమయం (నిమిషాలలో)

(1) 25 (2) 20 (3) 50 (4) 100

---

79. A man is watching from the top of a tower, a boat speeding away from the tower. The boat makes an angle of depression of 45° with the man's eye when it is at a distance of 60 m from the tower. After 5 sec, the angle of depression becomes 30°. The approximate speed of the boat, assuming it is running in still water (in kmph) (Take $\sqrt{3} = 1.732$)

ఒక వ్యక్తి ఒక గోపురం పై నుండి ఒక నావ వెళ్ళిపోవటం చూశాడు. ఆ నావ గోపురానికి 60 మీ.ల దూరంలో నున్నప్పుడు ఆ వ్యక్తి కంటి వద్ద 45° నిమ్నకోణం చేస్తోంది. 5 సెకనుల తరువాత దాని నిమ్న కోణం 30° అయింది. నావ నిశ్చల జలంలో వెళ్తున్నదనుకొంటూ, $\sqrt{3} = 1.732$ గా తీసుకుంటే, దాదాపుగా దాని వేగం (గంటకు కి.మీ.లలో)

(1) 31.62 (2) 36
(3) 37.26 (4) 40

---

80. If $1^2 + 2^2 + 3^2 + ... + x^2 = \frac{x(x+1)(2x+1)}{6}$, then $1^2 + 3^2 + 5^2 + ... + 19^2 =$

$1^2 + 2^2 + 3^2 + ... + x^2 = \frac{x(x+1)(2x+1)}{6}$ అయితే $1^2 + 3^2 + 5^2 + ... + 19^2 =$

(1) 1330 (2) 2100
(3) 2485 (4) 2500

---

81. The sum of the series $\frac{2}{5}+\frac{3}{5^2}+\frac{2}{5^3}+\frac{3}{5^4}+....\infty$ is

శ్రేణి $\frac{2}{5}+\frac{3}{5^2}+\frac{2}{5^3}+\frac{3}{5^4}+....\infty$ యొక్క మొత్తం

(1) $\frac{17}{24}$ (2) $\frac{15}{24}$ (3) $\frac{13}{24}$ (4) $\frac{11}{24}$

**P-1** Booklet Code **A**

82. If a body falls 16 m in the $1^{st}$ second of its motion, 48 m in the $2^{nd}$, 80 m in the $3^{rd}$, 112 m in the $4^{th}$ and so on, then the distance it fall during the $11^{th}$ second of its motion is (in meters)

ఒక వస్తువు దాని గమనంలో మొదటి సెకనులో 16 మీటర్లు, రెండవ సెకనులో 48 మీటర్లు, మూడవ సెకనులో 80 మీటర్లు, నాలుగవ సెకనులో 112 మీటర్ల చొప్పున పడుతూ ఉంటే దాని గమనంలోని 11 వ సెకనులో అది పడే దూరం (మీటర్లలో)

(1) 338 (2) 340 (3) 334 (4) 336

---

83. If it was a Sunday on Jan 1, 2006. The day of the week on Jan 1, 2010 is

(1) Sunday (2) Saturday
(3) Friday (4) Wednesday

జనవరి 1, 2006 న ఆదివారమయితే జనవరి 1, 2010 న వారంలోని రోజు

(1) ఆదివారం (2) శనివారం
(3) శుక్రవారం (4) బుధవారం

---

84. The dates of April 2001 on which Wednesdays fall are

2001 ఏప్రిల్‌లో బుధవారాలు వచ్చే తేదీలు

(1) 1, 8, 15, 22, 29 (2) 2, 9, 16, 23, 30
(3) 3, 10, 17, 24 (4) 4, 11, 18, 25

---

85. The calender for the year 2007 will be the same as for the year

2007 వ సంవత్సరపు క్యాలండరుకు సమంగా క్యాలండర్ ఉండే సంవత్సరం

(1) 2014 (2) 2016 (3) 2017 (4) 2018

---

86. Which of the following is not a leap year?

ఈ క్రింది వానిలో లీపు సంవత్సరం కానిది ఏది?

(1) 700 (2) 800 (3) 1600 (4) 2000

---

87. How many times do the two hands of the clock coincide in a day?

ఒక రోజులో ఎన్నిసార్లు గడియారపు రెండు ముళ్ళు ఏకీభవిస్తాయి?

(1) 22 (2) 24 (3) 20 (4) 21

---

88. The time a watch loses per day, if its two hands coincide every 64 minutes (in mins.) is

ఒక చేతి గడియారపు రెండు ముళ్ళు ప్రతి 64 నిమిషాలకు ఏకీభవిస్తే, ఆ గడియారం రోజులో కోల్పోయే సమయం (నిమిషాలలో)

(1) 96 (2) 80 (3) $38\frac{5}{11}$ (4) $32\frac{8}{11}$

Adda247
GET IT ON Google Play



89. The time between 7 and 8 O' clock when the two hands of a clock will be in the same straight line but not together is

(1) 5 min past 7
(2) $5\frac{2}{11}$ min past 7
(3) $5\frac{3}{11}$ min past 7
(4) $5\frac{5}{11}$ min past 7

7 మరియు 8 గంటల మధ్య ఒక గడియారపు రెండు ముళ్ళు ఏకీభవించటం కాకుండా ఒకే సరళరేఖలో ఉండే సమయం

(1) 7 గంటలు దాటి 5 నిమిషాలు
(2) 7 గంటలు దాటి $5\frac{2}{11}$ నిమిషాలు
(3) 7 గంటలు దాటి $5\frac{3}{11}$ నిమిషాలు
(4) 7 గంటలు దాటి $5\frac{5}{11}$ నిమిషాలు

---

90. The angle between the two hands of a clock when the time is 8:30 is

సమయం 8:30 అయినప్పుడు గడియారంలోని రెండు ముళ్ళ మధ్య కోణం

(1) 80°
(2) 75°
(3) 60°
(4) 105°

---

91. A starts business with Rs. 3,500 and after 5 months, B joins A with some capital. After a year, if the profit is divided in the ratio 2:3. Then B's contribution in the total capital is (in rupees)

ఒక వ్యాపారాన్ని A రూ. 3,500 తో ప్రారంభిస్తే, 5 నెలల తరువాత B కొంత పెట్టుబడితో A తో చేరాడు. ఒక సంవత్సరం తరువాత లాభం 2:3 నిష్పత్తిలో భాగింపబడితే, అపుడు మొత్తం పెట్టుబడిలో B వంతు (రూపాయలలో)

(1) 9,000
(2) 7,000
(3) 5,000
(4) 4,000

---

92. A, B and C invested Rs. 8,000, Rs. 4,000 and Rs. 8,000 respectively in a business. A left it after six months and at the end of eighth month, there was a gain of Rs. 4,005. Then the share of B in it is (in rupees)

A, B మరియు C లు ఒక వ్యాపారంలో వరుసగా రూ. 8,000, రూ. 4,000 మరియు రూ. 8,000 పెట్టుబడి పెట్టారు. ఆరు నెలల తరువాత A దాని నుండి బయటకు రాగా ఎనిమిదో నెల చివర రూ. 4,005 ల లాభం వచ్చింది. దానిలో B వంతు (రూపాయలలో)

(1) 690
(2) 790
(3) 890
(4) 990

---

93. In business, A and C invested amounts in the ratio 2:1, whereas the ratio between amounts invested by A and B was 3:2. If Rs. 1,57,300 was their profit, the share of B in it (in rupees) is

ఒక వ్యాపారంలో A మరియు C లు 2:1 నిష్పత్తిలో పెట్టుబడిపెడితే A మరియు B ల పెట్టుబడుల నిష్పత్తి 3:2. వారికి వచ్చిన లాభం రూ. 1,57,300 అయితే అందులో B వాటా (రూపాయలలో)

(1) 48,000
(2) 47,000
(3) 48,400
(4) 47,400

94. A and B are partners in a business. A contributes $\frac{1}{4}$ of the capital for 15 months and B received $\frac{1}{4}$ of the profit. The time that B's money was used is

(1) 1 year (2) 9 months (3) 6 months (4) 10 months

A మరియు B ఒక వ్యాపారంలో భాగస్వాములు. మూలధనంలో $\frac{1}{4}$ వంతు 15 నెలలకు A ఇచ్చాడు, వారి లాభంలో $\frac{1}{4}$ వ వంతు B కి వచ్చింది. B యొక్క సొమ్ము ఉపయోగించిన సమయం

(1) 1 సంవత్సరం (2) 9 నెలలు (3) 6 నెలలు (4) 10 నెలలు

---

95. The number of bricks, each measuring 25 cm × 15 cm × 8 cm required to construct a wall of dimensions 10 m × 4 m × 5 m when 10% of its volume is occupied by mortar is

10 మీ. × 4 మీ. × 5 మీ. ల పరిమాణాలు గల ఒక గోడ నిర్మాణంలో 10% బట్టీ సున్నంతో నిండితే, దానిని కట్టడానికి కావలసిన 25 సెం.మీ. × 15 సెం.మీ. × 8 సెం.మీ. ల పరిమాణాలు గల ఇటుకల సంఖ్య

(1) 40,000 (2) 80,000
(3) 70,000 (4) 60,000

---

96. The radii of two cylinders are in the ratio 3:4 and their heights are in the ratio 5:2. The ratio of their volume is

రెండు స్థూపాల వ్యాసార్థాలు 3:4 నిష్పత్తిలోనూ, వాటి ఎత్తులు 5:2 నిష్పత్తిలోనూ ఉన్నాయి. వాటి ఘనపరిమాణాల నిష్పత్తి

(1) 45 : 32 (2) 27 : 20 (3) 35 : 32 (4) 32 : 45

---

97. If base radii of a cone is increased by 30% and its slant height is made double, then the percentage increase in the curved surface area is

ఒక శంకువు భూ వ్యాసార్థాన్ని 30% పెంచి, దాని వాలు ఎత్తును రెండింతలు చేస్తే దాని వక్రతల వైశాల్యంలోని పెంపు శాతం

(1) 140 (2) 150 (3) 160 (4) 170

---

98. A hemisphere and a cone have equal bases. If their heights are also equal, the ratio of the areas of their curved surfaces will be

ఒక అర్ధగోళం, శంకువు ఆధారాలు సమానం. వాటి ఎత్తులు కూడా సమానమయితే, వాటి వక్రతల వైశాల్యాల నిష్పత్తి

(1) $1 : \sqrt{2}$ (2) $\sqrt{2} : 1$ (3) 1 : 2 (4) 2 : 1

99. The height of a conical tent is 14 feet and the radius of its base is 6 feet. If 12 persons sleep in this tent, the average cubic feet of air available to each person (in cubic feet) is
శంకువు ఆకారంలో ఉన్న ఒక గుడారపు ఎత్తు 14 అడుగులు మరియు దాని భూవ్యాసార్థం 6 అడుగులు. ఆ గుడారంలో 12 మంది వ్యక్తులు నిద్రపోతుంటే, ఒక్కొక్కరికి అందే సగటు గాలి ఘనపరిమాణం (ఘన అడుగులలో)
(1) 30 (2) 33 (3) 36 (4) 44

100. The metallic solid cone is melted and converted into the shape of solid cylinder of equal radius. If the height of the cylinder is 6 m, the height of the cone is (in mts)
ఒక లోహపు ఘన శంకువును కరిగించి అదే వ్యాసార్థం గల ఒక ఘన స్థూప ఆకారంగా మార్చారు. ఆ స్థూపం ఎత్తు 6 మీ॥ అయితే, ఆ శంకువు ఎత్తు (మీటర్లలో)
(1) 15 (2) 16 (3) 17 (4) 18

101. The missing term in the sequence 1, 3, 3, 6, 7, 9, __, 12, 21 is
అనుక్రమం 1, 3, 3, 6, 7, 9, __, 12, 21 లో లోపించిన పదం
(1) 10 (2) 11 (3) 12 (4) 13

102. The term that comes next in the arrangement of letters given below is.
క్రింద ఇచ్చిన అక్షర అమరికలో తర్వాత వచ్చే పదం
YEB, WFD, UHG, SKI, __________ is
(1) QGL (2) QOL
(3) TOL (4) QNL

103. The missing term in the following sequence is
క్రింది అనుక్రమంలో లోపించిన పదం
4, 9, 25, __, 121, 169, 289, 361
(1) 49 (2) 64 (3) 81 (4) 87

104. The 21st term in the sequence 3, 9, 15, 21, ... is
అనుక్రమం 3, 9, 15, 21, ... లో 21 వ పదం
(1) 117 (2) 123 (3) 121 (4) 119

105. Which term of the sequence 5, 10, 20, 40, ... is 1280?
(1) Eighth term (2) Ninth term
(3) Tenth term (4) Seventh term
అనుక్రమం 5, 10, 20, 40, ... లో 1280 ఎన్నో పదం?
(1) ఎనిమిదవ పదం (2) తొమ్మిదవ పదం
(3) పదవ పదం (4) ఏడవ పదం

Adda247
GET IT ON Google Play



106. 7528 is related to 5306, in the same way as 4673 is related to ________

7528 అనే సంఖ్యకు 5306 సంబంధించిన రీతిలో 4673 కు సంబంధించిన సంఖ్య ________

(1) 2367 (2) 2451
(3) 2531 (4) 2641

107. 25 : 125 : : 49 : ______

(1) 206 (2) 180
(3) 216 (4) 343

108. 'BELOW' is related to 'OBWEL' in a certain way. The pair among the following having same relationship is

'BELOW' కి 'OBWEL' ఒక పద్ధతిలో సంబంధించినది. కింది వానిలో అదే సంబంధం కల్గిన జంట

(1) REPLY : LRYPE (2) ALONG : NAOLG
(3) DRAFT : FDTRA (4) YEARS : RESYA

109. The pair among the following that has the same relationship as OFTEN : FOTNE is

కింది వానిలో, OFTEN : FOTNE కి గల సంబంధాన్నే కల్గి ఉన్న జంట.

(1) HEART : TRAHE (2) RISKY : IRSYK
(3) OPENS : SNEOP (4) LUNGS : UNLGS

110. The pair among the following that has the same relationship as that of ROCK : CROK?

క్రింది వానిలో ROCK : CROK లో గల సంబంధాన్నే కల్గిన జంట

(1) BALE : ELAB (2) MIND : DINM
(3) MEAN : AEMN (4) HAND : NHAD

111. 34 : 12 : : 59 : __________

(1) 14 (2) 47 (3) 38 (4) 45

112. If PAPER is coded as QCSIW then in that code EXAMPLE is written as

ఒక కోడ్‌లో PAPER ని QCSIW అని రాస్తే అదే కోడ్‌లో EXAMPLE ని రాసే విధం

(1) FZDUQRL (2) FZQDURL
(3) FZDQURL (4) FZQUDRL

113. If LARSEQ is the code word for MASTER, then the code word STEAM is

LARSEQ అనేది MASTER కి కోడ్ పదమైతే, STEAM కి కోడ్ పదం

(1) RSEAL (2) SREAL
(3) SREAM (4) SRAEL

Adda247
GET IT ON Google Play



114. Precaution : Accident : : __________ : Diseases
(1) Doctor (2) Patient
(3) Sanitation (4) Medicine

ముందు జాగ్రత్త : ప్రమాదం : : __________ : రోగాలు
(1) వైద్యుడు (2) రోగి
(3) శుభ్రత (4) మందు

115. MP : HK : : WZ :_________
(1) QS (2) PS (3) RU (4) RV

116. If AIRTEL is coded as CKTVGN then RELIANCE is coded as
AIRTEL ని CKTVGN గా కోడ్ చేయబడినచో, RELIANCE కి కోడ్ పదం
(1) TGKNCPEG (2) TGNKCPEG
(3) TGNKPCEG (4) TGNKCPGE

117. If CAR, TIN and BOAT are coded as 364, 182 and 7561 respectively, then CONTRACTOR is coded as
CAR, TIN, BOAT లను వరసగా 364, 182, 7561 గా కోడ్ చేస్తే, CONTRACTOR కి కోడ్
(1) 3521643154 (2) 3521463154
(3) 3524163154 (4) 3521634154

118. The odd thing out of 338, 158, 639, 543, 449 is
338, 158, 639, 543, 449 లలో సరిపోలనిది
(1) 449 (2) 639 (3) 543 (4) 158

119. In the letter-number sequence ZG 13, ______, VM 17, TP 19 the correct letter-number that fills the blank is
అక్షర సంఖ్య అనుక్రమం ZG 13, ______, VM 17, TP 19 లో ఖాళీలో ఉండవలసిన సరియైన అక్షర సంఖ్య
(1) XJ 15 (2) YI 17
(3) YI 15 (4) RS 15

120. The next term in the sequence of letter arrangements is
AD, FC, HK, MJ, ________
అక్షర అమరికల అనుక్రమం AD, FC, HK, MJ, ________ లో తర్వాతి పదం
(1) NQ (2) OQ (3) MP (4) OR

Adda247 GET IT ON Google Play



121. A woman going with a boy is asked by another woman about the relationship between them. The woman replied, "My maternal uncle and the uncle of his maternal uncle is the same". The relationship between the lady and boy is

(1) Meternal Grandmother and Grandson (2) Mother and Son
(3) Aunt and Nephew (4) Paternal Grandmother and Grandson

ఒక బాలునితో వెళ్తున్న ఒక స్త్రీని మరో స్త్రీ వారి మధ్య బంధుత్వం ఏమని అడిగింది. మొదటి స్త్రీ "నా మేనమామ, ఆ బాలుని మేనమామకు మేనమామ ఒకరే" అని సమాధానం ఇచ్చింది. ఆ స్త్రీకి, బాలునికి గల బంధుత్వం

(1) అమ్మమ్మ, మనమడు (2) తల్లి, కొడుకు
(3) అత్త, మనల్లుడు (4) నానమ్మ, మనమడు

---

122. Pointing to G a person D said, "His only brother is the father of my daughter's father". Then G is related to D as

(1) Grandfather (2) Father
(3) Brother-in-law (4) Paternal Uncle

G ని చూపుతూ ఒక వ్యక్తి D "ఆయన యొక్క ఒకే ఒక సోదరుడు నా కూతురు తండ్రికి తండ్రి" అని చెప్పాడు. అప్పుడు D కి G తో బంధుత్వం

(1) తాత (2) తండ్రి (3) బావ (4) బాబాయి

---

123. Examine the following relationships among members of a family of six persons - A, B, C, D, E and F

(i) The number of males equals to that of the females
(ii) A and E are sons of F
(iii) D is the mother of two, one boy and one girl
(iv) B is the son of A
(v) There is one married couple in the family at present

An inference that can be drawn from the above information is

(1) A, B and C are all females (2) A is the husband of D
(3) D is the grand daughter of F (4) E and F are children of D

ఆరుగురు వ్యక్తులు A, B, C, D, E, F లు గల ఒక కుటుంబ సభ్యుల్లో క్రింది సంబంధాలున్నాయి.

(i) కుటుంబంలో ఆడవారి సంఖ్య మగవారి సంఖ్యకు సమానం
(ii) A, E లు F కు కుమారులు
(iii) ఒక బాలుడు, ఒక బాలికల ఇద్దరికీ తల్లి D
(iv) A కి B కుమారుడు
(v) ప్రస్తుతానికి కుటుంబంలో ఒక వైవాహిక జంట ఉంది

పై సమాచారం నుంచి రాబట్టగల ఒక నిర్ధారణ

(1) A, B, C లు అందరూ ఆడవారే (2) D కి A భర్త
(3) F కి D మనుమరాలు (4) E, F లు D సంతానం

124. One among 17, 19, 23, 27 and 29 is different from the other four. The one which is different is

17, 19, 23, 27, 29 లలో ఒకటి మిగిలిన నాల్గింటితో విభేదిస్తుంది. వీటిలో ఆ విభేదించేది

(1) 17 (2) 19 (3) 27 (4) 29

---

125. K is the brother of N and X. Y is the mother of N and Z is the father of K. The statements among the following that is not definitely true is

(1) K is the son of Z
(2) Y is the wife of Z
(3) K is the son of Y
(4) N is the brother of X

